

‘నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి’

ఇల్లందకుంట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జిల్లెల పుల్లయ్య సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని చిన్నకోమటిపల్లి, టేకుర్తి గ్రామాల్లో ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలతో కలిసి వాటర్ ట్యాంక్‌లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్వర్‌రావు, ఏఈ దివ్య పాల్గొన్నారు.

నిర్మలమ్మ బడ్జెట్‌పై మిశ్రమ స్పందన





- దేశగతిని మార్చే బడ్జెట్ : బీజేపీ
- రాష్ట్రానికి ఎటువంటి కేటాయింపులు లేవంటున్న కాంగ్రెస్
- సామాన్యులకు ఒరిగేదేమీ లేదన్న బీఆర్ఎస్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలు పార్టీల నాయకులు మిశ్రమ స్పందన వెలిబుచ్చారు. దేశగతిని మార్చి, పేద ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, రైతులకు అన్ని విధాల ఉపయోగకరమైన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని బీజేపీ నాయకులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణ ప్రయోజనాలకనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు లేవని కాంగ్రెస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి బడ్జెట్‌లో సాధించిదేమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకు రావడంలో పూర్తి విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్ రైల్వే లైన్లకు మొండి చేయి చూపించారని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయ పడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కరీంనగర్‌కు నిరాశనే మిగిల్చిందన్నారు. వామ పక్ష పార్టీల నాయకులు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పెదవి విరిచాయి. పేదలు, కార్మికులు, మహిళా సాధికారతకు బడ్జెట్ కేటాయింపులు లేవని, సామాన్య ప్రజలకు బడ్జెట్‌తో ఒరిగిందేమి లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని పూర్తిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విస్మరించారని, కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్‌లో ఐఐటీ ఏర్పాటు అంశమే ప్రస్తావించలేదన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలు పార్టీలు, సంఘాల నాయకులు మిశ్రమ స్పందన వెలిబుచ్చారు.



పేద పిల్లల కోసం అటల్ టింకరింగ్ ల్యాబ్స్



పేద విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇన్వెస్టింగ్ ఇన్ పీపుల్ మిషన్ తీసుకొచ్చింది. ఈ పథకంలో రాబోయే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారు. అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు.

వ్యవసాయానికి ఊతం



- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి మూడు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంపు
- ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కింద వెనకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం
- కందులు, మినుములు కొనుగోలు చేయనున్న కేంద్రం
- పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం
- పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్



వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి.



దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు

జల్ జీవన్ మిషన్ కింద రక్షిత మంచినీరు సరఫరా



వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ఆర్థిక నిపుణుల అభిప్రాయాలు.. 10వ పేజీలో..

ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎమ్మెల్సీ ఎన్నిలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్‌ను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియామావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. తుది ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

రైతులు ఆత్మస్థయిర్యం కోల్పోవద్దు

గట్టుబూత్కూర్ న్యాయవిజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయమూర్తి ప్రతిమ

గంగాధర, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): దేశానికి వెన్నుముకలాంటి రైతు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని జిల్లా న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. గంగధర మండలం గట్టుబూత్కూర్‌లో ఇక్ఫాయ్ లాస్కూల్, కరీంనగర్ న్యాయవిజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లాన్యాయ మూర్తి ప్రతిమ మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని తెలిపారు. రైతులు భూమిని నమ్ముకుని ఎంతో శ్రమతో వ్యవసాయం చేస్తారన్నారు. పరిస్థితులు అనుకూలించక దిగుబడి రాకపోతే ఆత్మ స్థయిర్యం కోల్పోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాలన్నారు. సాగుకు సకాలంలో నీరందితేనే గ్రామాలు, రైతులు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. సమాజంలో యువత పెడదారిని పట్టకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అంతకుముందు సివిల్ జడ్జి సరళరేఖ మాట్లాడుతూ పౌరహక్కుల రక్షణపై వివరించారు. న్యాయమూర్తి ప్రీతి మాట్లాడుతూ మోటరు వాహన చట్టాలపై వివరించారు. మాదక ద్రవ్యాలపై యువత, చిన్నారులను దూరంగా ఉంచాలని ఫస్ట్ అడిషనల్ న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. ఉచిత న్యాయ సేవాధికారాలను సద్వినియోగం చేసుకోవాలని లీగల్ న్యాయ సేవాధికార సంస్థ కార్యాదర్శి వెంకటేశ్ తెలిపారు. అంతకుముందు లా విద్యార్థులు రైతుల బాధలపై ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లాన్యాయమూర్తి ప్రతిమ

చివరి ఆయకట్టుకు చేరిన మిడ్ మానేరు నీరు

- ‘ఆంధ్రజ్యోతి’ కథనానికి స్పందన

సైదాపూర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మిడ్ మానేరు కుడికాలువ నీరు ఎట్టకేలకు చివరి ఆయకట్టు వరకు చేరుకున్నాయి. ‘ఆంధ్రజ్యోతి’లో ఈ నెల 18న ‘చివరి ఆయకట్టుకు చేరని మిడ్ మానేరు నీరు’ అనే కథనం ప్రచురితమయింది. దానికి స్పందించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే కాలువ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. వారు పనులు చేపట్టారు. శనివారం పనులు పూర్తి కావడంతో మండలంలోని చివరి ఆయకట్టు అయిన ఎల్లంపల్లి, గుజ్జులపల్లి, గొడిశాల వరకు నీరు చేరుకున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్య గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



కాలువలో ప్రవహిస్తున్న మిడ్ మానేరు నీరు

రాష్ట్రపతిపై సోనియా, రాహుల్ వ్యాఖ్యలు ఖండనీయం

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ముర్ముపై కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు ఖండనీయమని బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్టరాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు బీజేపీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతిని ఎద్దేవా చేస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ఇప్పటికైనా రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ బుద్ధి మార్చుకుని రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్, నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీదేవి, బిజిలి సారయ్య, అనిల్, మొగిలి శ్రీనివాస్, రవి నాయక్, లోకిని శ్రీనివాస్, కట్ట సంపత్ పాల్గొన్నారు.



తెలంగాణ చౌక్‌లో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

‘విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి’

- జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు

మానకొండూర్, ఫిబ్రవరి 01 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. మండలంలోని మానకొండూర్‌లోని బాలికలు, శ్రీనివాస్‌నగర్‌లోని కస్తూర్బాగాంధీ పాఠశాలలను ఆయన శనివారం సందర్శించారు. ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థినుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమ నిర్వహణపై తెలుసుకున్నారు. కెరీర్ గైడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆరోగ్య పరమైన విషయాలను తెలుసుకున్నారు. అనంతరం బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదువుకుని వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మధుసుదనాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినితో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

వినియోగదారులకు నిరంతర విద్యుత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ మేక రమేష్‌బాబు

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ మేక రమేష్‌బాబు అన్నారు. శనివారం విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వేసవి కార్యాచరణను ప్రకటిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్‌లోడ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, నిర్వహణ పనుల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా ప్రత్యామ్నా య లైనును (ఇంటర్ లింకు లైన్) ఏర్పాటు చేశామని తెలిపారు. కరీంనగర్ టౌన్‌లో అత్యవసర సమయాల్లో ఉపయోగించేందుకు వాహనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వాహనంలోఇద్దరు జేఎల్ఎంలు, ఒక లైన్‌మన్ ఉంటారన్నారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరా నిలిచిపోతే వీరు అక్కడికి వెళ్లి వెంటనే మరమ్మతులు చేపడతారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, మెడికల్ కాలేజీల్లో ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తారని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ సమస్యలకు, సేవల కోసం వినియోగదారులు ఈ నంబర్‌కు ఫోన్ చేసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో డీఈలు జంపాల రాజం, కె కాళిదాసు, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యుత్ దీపాలతో మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరాలయం



స్వామివారిని ఊరేగించేందుకు సిద్ధమైన వివిధ వాహనాలు

వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయం మహామహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధి గాంచింది. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. యాగశాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రకాల వాహనాలను సిద్ధం చేశారు. ఆలయ మాడ వీధుల్లో దేవతల చిత్రాలతో కూడిన ఆర్చ్‌లు, బారికేడ్‌లను ఏర్పాటు చేశారు. వేదిక నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కలెక్టర్ సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం...

- కందుల సుధాకర్, కార్యనిర్వహణాధికారి



మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ పమేలా సత్పతి సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుంటాం. ఇతర ఆలయాల సిబ్బంది సేవలను వాడుకుంటాం.

జాతర ప్రచార రథాలు ప్రారంభం

శంకరపట్నం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి జాతర ప్రచార రథాలను ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 8న స్వామివారి కల్యాణం, 12న పౌర్ణమి సందర్భంగా జాతర జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేందుకు ప్రచార రథాలతో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

పురుగుల మందుతాగిన వైద్య విద్యార్థిని

- చికిత్సపొందుతూ మృతి
- తోటి పీజీ విద్యార్థిపై అనుమానం..
- మృతురాలి తండ్రి ఫిర్యాదు
- కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాం: పోలీసులు


ఆర్పిసాహు మృతదేహం

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మెడికో ఆర్పి సాహు (27) రెండు రోజుల కిందట పురుగుల మందు తాగగా చికిత్సపొందుతూ శనివారం మృతి చెందింది. కరీంనగర్‌రూరల్ పోలీసులు, మృతురాలి తండ్రి ఫిర్యాదు వివరాల ప్రకారం.. హైదరాబాద్ నాంపల్లికి చెందిన ఆర్పి సాహు(27) కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యనభ్యసిస్తోంది. అదే కళాశాలలో పీజీ సివిల్ సర్జన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆశిశ్‌తో రెండు నెలల క్రితం గొడవ జరిగింది. ఆ తరువాత కూడా ఎప్పుడూ ఆర్పి సాహును కోప్పడేవాడు. జనవరి 28న ఆశిశ్ తన బ్యాచ్‌కు చెందిన విద్యార్థులకు తనఇంటిలో విందు ఇచ్చాడు. ఈవిందుకు ఆర్పిసాహు మినహా అందరూ హాజరయ్యారు. దీంతో అతడు నీవెందుకు రాలేదంటూ కోప్పడ్డాడు. దీంతో ఆమె ఒంటరిగానే 29న ఆశిశ్ ఇంటికి వెళ్లివచ్చింది. ఆ మరుసటి రోజు జనవరి 30న మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ప్రతిమ వైద్యకళాశాల హాస్టల్‌లో ఆమె పురుగుమందుతాగింది. వాంతులు అవుతున్నాయని రూమ్‌మేట్ భావనకు తెలిపింది. వాంతులు ఎక్కువ అవటంతో రాత్రి 8గంటలకు ఆమె రూమ్‌మేట్ ప్రతిమవైద్యకళాశాలలో చేర్పించి చికిత్స అందించారు. అనంతరం జరిగిన విషయాన్ని భావన ఆర్పిసాహు సోదరికి ఫోన్‌లో తెలియజేసింది. చికిత్స అనంతరం ఆర్పిసాహు హాస్టల్ గదికి వచ్చింది. మరుసటిరోజు జనవరి 31న ఆర్పిసాహుకు వాంతులు, విరేచనాలు ఎక్కువ య్యాయి. మళ్ళీ ప్రతిమ ఆసుపత్రిలో చికిత్సకోసం చేర్పించారు. విషయం తెలుసుకున్న ఆర్పిసాహు తండ్రి, అతని కొడుకు, మరో కూతురు ప్రతిమ ఆసుపత్రికి వచ్చి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. మెరుగైనచికిత్స కోసం సాయంత్రం 6గంటలకు కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పిం చారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 1:55గంటలకు ఆర్పిసాహు మృతిచెందింది. తన కూతురు ఆత్మహత్యకు ఆశిశ్‌పై అనుమానం ఉందని మృతురాలి తండ్రి రాజేంద్రసాహు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

వీణవంక, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లన్నపల్లి గ్రామానికి చెందిన నామిని ఉమాదేవి(30) అనేమహిళ అప్పులబాధతో ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ తోట తిరుపతి, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నామిని ఉమాదేవి-శ్రీనివాస్ దంపతులు మూడేళ్ల క్రితం రూ. 20లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టారు. వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నారు. పంట దిగుబడి సైతం సరిగ్గా రాకపోవడంతో అప్పుతీర్చే దారి తెలియకపోవడంతో మనస్తాపానికి గురై ఉమాదేవి పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలు ఉమాదేవి భర్త నామిని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు గాయాలు

శంకరపట్నం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మక్త శివారులో మహిళను ద్విచక్రవాహనం వెనుకనుంచి ఢీకొట్టడంతో మహిళకు గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మక్త గ్రామానికి చెందిన ఎల్కపల్లి నర్సమ్మ తమ వ్యవసాయబావి వద్ద నుంచి ఇంటికి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన బండ పరుశరాములు తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి నర్సమ్మను వెనుక నుంచి ఢీకొట్టింది. నర్సమ్మకు గాయాలు కాగా స్థానికులు 108 వాహనం ద్వారా ఆస్పత్రికి పంపినట్లు తెలిపారు.

గూడు లేక... రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహం..


అంబులెన్స్‌లో సంతోష్ మృతదేహం, విలపిస్తున్న భార్య, పిల్లలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఉన్న ఇల్లు కూలిపోగా.. అద్దె ఇంటికి వెళ్లలేక.. రాత్రంతా మృతదేహంతో అంబులెన్స్‌లో గడిపిన హృదయవిదారక సంఘటన ముస్తాబాద్ మండలకేంద్రంలో చోటు చేసుకుంది. ముస్తాబాద్‌కు చెందిన బిట్ల సంతోష్(48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్వంతఇల్లు శిథిలావస్థలో ఉండడంతో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి సంతోష్ పరిస్థితి విషమించడంతో స్థానిక ప్రైవేటుఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. దీంతో అద్దె ఇంటికి తీసుకెళ్లలేక స్వంత ఇంటి వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లారు. అయితే ఇంట్లోకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రాత్రంతా అంబులెన్స్‌లో మృదేహాన్ని ఉంచారు. పుట్టెడు దుఃఖంతో భార్య, ముగ్గురు పిల్లలు, బంధువులు చలిలో గడిపారు. శనివారం తెల్లావారు జామున కూలిపోయిన ఇంటిని కొంత శుభ్రం చేసి మృతదేహాన్ని ఉంచారు. అనంతరం అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంత్యక్రియలకోసం చిట్నేని వెంకటేశ్వర్‌రావు రూ.11 వేలు, మాజీఎంపీపీ జనగామ శరత్‌రావు రూ.5వేలతోపాటు పలువురు దాతలు స్పందించి దాదాపు రూ.40వేలు పోగు చేసి అందించారు.

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి


కొండగట్టు ఆలయంలో డీజీపీ జితేందర్ దంపతులు

మల్యాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానంలో శనివారం భక్తులతో రద్దీనెలకొంది. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామివారినిదర్శించుకొని మొక్కులుతీర్చుకున్నారు. ఆలయంలో అభిషేకపూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

●డీజీపీ జితేందర్ ప్రత్యేక పూజలు

డీజీపీజితేందర్ శనివారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయానికివచ్చిన డీజీపీకి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు జరిపారు. అనంతరం ఈవో కృష్ణ ప్రసాద్ స్వామివారి చిత్రపటం బహూకరించారు. ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, ఆర్ఐ కిరణ్‌కుమార్, సీఐ నీలం రవి, ఎస్సైలు సతీష్, రవికుమార్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి మోక్షమెప్పుడో?

- నిధులు మంజూరైనా మొదలు కాని పనులు
- వర్షాకాలం వచ్చిందంటే కోండ్రికర్ల గ్రామస్థుల తీవ్ర ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు


బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం(ఫైల్)

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలంలోని కోండ్రికర్ల గ్రామ శివారులోని వాగుపై వంతెన లేక వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి అవతలివైపు ఉన్న కోనరావుపేట, కథలాపూర్, వేములవాడ వైపు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే. వర్షాకాలంలో వాగు ప్రవహించినప్పుడు గ్రామానికి మిగితా ప్రాంతాలతో సంబంధాలు తెగిపోతున్నాయి. వాగులో నీటి ప్రవాహం లేని సమయంలో ప్రతి ఏటా గ్రామ పంచాయతీ


కోండ్రికర్ల వాగులో చిక్కుకున్న రైతులను దాటిస్తున్న గ్రామస్థులు(ఫైల్)

నిధులతో తాత్కాలికంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకున్నా అది కొట్టుకుపోతోంది. గ్రామానికి చెందిన వందల ఎకరాల వ్యవసాయ భూములు వాగుకు అవత లివైపు ఉన్నాయి. వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు, రైతులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. తాజాగా మాన్సూర్ నుంచి గోదావరిలోకి నీరు వదలగా వాగులో ఉధృతంగా నీరు ప్రవహించడంతో ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులు తిరిగి గ్రామానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు, రైతులు నీటి ప్రవాహం వద్ద నిలబడి నిరసన తెలిపారు.

●2023లో పనులకు శంకుస్థాపన

ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బ్రిడ్జి నిర్మాణం ఓ హామీగానే మిగిలిపోతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎంపీటీసీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి కట్టిస్తానని గ్రామస్థులకు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బాండ్ పేపర్ రాసిచ్చారు. వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయడానికి సీఆర్ఆర్ నుంచి రూ. 4కోట్ల నిధులు మంజూరు చేయించారు. 2023 ఆగస్టులో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ఆయన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతలోనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

-ఆకుల శ్రీనివాస్, కోండ్రికర్ల మాజీ సర్పంచ్



గ్రామ శివారులోని వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో వర్షాకాలం గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని రైతుల భూములు ఎక్కువగా వాగు అవతలవైపు ఉన్నాయి. నీరు ప్రవాహిస్తే పొలం పనులకు వెళ్లడానికి నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి వాగుపై బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలి.

వాహనం నుంచి జారిపడి చిన్నారి మృతి


స్పందన(ఫైల్)

గొల్లపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలజిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం స్పందన(7) అనేచిన్నారి శనివారం పాఠశాల నుంచి వస్తూ వాహనంపై నుంచి పడి మృతిచెందింది. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం లత-రవీందర్ దంపతుల రెండో కుమార్తె స్పందన ని చిల్వాకోడూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. ప్రతిరోజు లాగే వాహనంలో ఐదుగురు చిన్నారులను స్కూల్ నుంచి ఎక్కించుకుని డ్రైవర్ ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. గోవిందుపల్లె బస్టాండ్ సమీపంలోకి రాగానే వాహనంలోంచి రోడ్డుపై పడ్డ స్పందన తలకు బలంగా దెబ్బతగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య


శ్రీనివాస్ (ఫైల్)

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు వ్యవసాయంలో నష్టాలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. దీంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపం చెందిన ఓరైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరా ల్లోకి వెళితే.. మండలంలోని నర్సక్కపేట గ్రామానికిచెందిన తిప్పరవేని శ్రీనివాస్ (45) అనేరైతు తనకున్న20 గుంటలతోపాటు గ్రామంలో మరో 5ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగుచేస్తున్నాడు. ప్రతి సంవత్సరం ప్రత్తి నష్టాలు మిగుల్చుతుండటంతో కుటుంబాన్ని పోషించుకోవడానికి సమయం దొరికినప్పుడు శ్రీనివాస్ ఇతర పనులు చేసేవాడు. అయినా రూ.10లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీంతో అప్పులు ఎలాతీర్చాలని మనస్తాపం చెందాడు.. శనివారం ఉదయం బావివద్ద ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య దేవలక్ష్మి, కుమారుడు సాగర్, కుమార్తె సంధ్య ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

దేవుడి దయతోనే క్షేమంగా తిరిగి వచ్చాం

- కుంభమేళాలో తప్పిపోయి ఇంటికి వచ్చిన జగిత్యాల మహిళలు


వివరాలు వెల్లడిస్తున్న మహిళలు

జగిత్యాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మహాకుంభ మేళాలో తప్పిపోయి దేవుడిదయతో తిరిగి క్షేమంగా ఇంటికి చేరామని జగిత్యాల విద్యానగర్‌కు చెందిన వీర్ల నర్సవ్వ, కొత్తవాడ కాలనీకిచెందిన ఆది రాజవ్వ, నిర్మల్ జిల్లా కడెంకు చెందిన ఏనుగుల బుచ్చవ్వ, బెల్లపు సత్తవ్వ అన్నారు. కుంభమేళా నుంచి జగిత్యాలలో తమ నివాసానికి శనివారం వారు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల నుంచి వాహనం అద్దెకు తీసుకుని తాము వారణాసికి వెళ్లామన్నారు. జనవరి 27న కాశీ సమీపంలోని ఆలయాలను దర్శించుకుని కుంభమేళాకు బయలు దేరామని తెలిపారు. కుబేర అనే ఘాట్‌కు చేరుకున్నాక ట్రాఫిక్ విపరీతంగా ఉండడంతో వాహనం దిగి రెండుఆటోల్లో ఐదుకిలోమీటర్లు దూరం వరకు ప్రయాణించామన్నారు. అక్కడినుంచి వేరేఆటోలో మరో ఐదుకిలోమీటర్లు ప్రయాణించామని తెలిపారు. ఆ స్థలం నుంచి వాహనాలు ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో అక్కడివారి సూచన మేరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించామన్నారు. ఘాట్ సమీపంలోకి వెళ్లిన తర్వాత తాము ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాలు ఒక వైపునకు, మిగిలిన వాహనాలు మరో వైపునకు వెళ్లాయన్నారు. దీంతో తాము తప్పిపోయామని గ్రహించామన్నారు. తమ వద్ద డబ్బులు, ఫోన్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. తమతో వచ్చిన వారు ఎక్కడైనా కనిపిస్తారేమోనని ఒక రోజంతా వెతికామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు ప్రాంతానికి చెందిన తెలుగు వారు కనబడి తమ పరిస్థితి తెలుసుకుని రైలు టికెట్ కొనిచ్చి, రెండు వేల రూపాయలు ఇచ్చారన్నారు. రైలులో వరంగల్ వరకు వచ్చి అక్కడి నుంచి బస్సులో క్షేమంగా ఇంటికి చేరుకున్నామన్నారు. తమకు సాయం అందించిన నెల్లూరువాసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కాశీ విశ్వనాథుడి దయతోనే తాము క్షేమంగా ఇంటికి వచ్చామని నలుగురు మహిళలు తెలిపారు.

దేశ గతిని మార్చే అద్భుతమైన బడ్జెట్

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



కరీంనగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతిని మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆయన కేంద్రబడ్జెట్‌పై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. పేద, మధ్యతరగతి, యువత, రైతుసంక్షేమ బడ్జె ట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. 12లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమైనచర్య అన్నా రు. తెలంగాణ సహ దేశంలోని ఒక్కో ఉద్యోగికి 80 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. గత 75సంవత్సరాల్లో మునుపెన్నడూ లేని విధంగా మధ్య తరగతి ప్రజలకు అనుకూలమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణలో యాభైలక్షల రైతులకు ఐదు లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. కిసాన్‌క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్ అని పేద ప్రజల పెన్నిధిగా మోదీ మరోసారి నిరూపించుకున్నారన్నారు. టీవీ, మొబైల్స్, లెదర్, ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గుతాయని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు తగ్గడంతో కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధనపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గిండంతో ఆయా రోగులకు చికిత్స వ్యయం తగ్గుతుందని చెప్పారు. 7.7 కోట్ల మంది రైతులకు ఐదు లక్షల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపరులు, దళారుల వద్ద చేయి చాచే దుస్థితి లేకుండా కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్తలు వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ఎంఎస్ఎంఈ రుణాలను ఐదుకోట్ల నుండి 10కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్‌లకు 20కోట్ల వరకు రుణాలివ్వడం ద్వారా యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామి కావాలన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతిని మార్చబోతుందన్నారు. దేశంలోని 90శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను అభివృద్ధిని కాంక్షిస్తు రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రం లో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామంలోని కోనేటి మల్లేశం(46) హమాలీ పనులు చేస్తుండేవాడు. ఉపాధినిమిత్తం రూ.2లక్షలు అప్పులుచేసి కొడుకు రాజ్‌కుమా ర్‌ను ఇటీవల గల్ఫ్ దేశానికి పంపించాడు. కుటుంబ పోషణ, బాకీల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవలు చోటుచేసుకున్నాయి.

ఈ క్రమంలో మల్లేశం భార్య అంజవ్వ రెండు రోజుల కిందట పుట్టింటికి వెళ్లింది. దాంతో మనస్థాపం చెందిన మల్లేశం ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గదినుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

జాతీయ స్థాయిలో నంబర్ వన్‌గా నిలవాలి

- ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలు ● డీజీపీ డాక్టర్ జితేందర్ ● రాష్ట్ర పోలీస్‌క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌గా హైదరాబాద్ కమిషనరేట్
- ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు


మాట్లాడుతున్న డీజీపీ జితేందర్

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి పోలీస్‌క్రీడల్లో రాష్ట్రజట్లు నంబర్‌వన్‌గా నిలవాలని డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో కరీంనగర్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న మూడవ రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలు శనివారం ముగిశాయి. ఈముగింపు కార్యక్రమానికి డీజీపీ జితేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టగ్‌ఆఫ్‌వార్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మ్యాచ్ అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధపోటీల్లో విజేతల జట్లకు చాంపియన్‌షిప్ ట్రోఫీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని కలిగిఉండాలన్నారు. క్రీడాకారులకు గెలుపు ముఖ్యంకాదనిపోటీల్లో పాల్గొనడమే ముఖ్యమన్నారు. పోలీస్ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిసంవత్సరం రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలను నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా పోటీలను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహించిన సీపీ అభిషేక్ మొహంతిని అభినందించారు. మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. ఐజీ స్పోర్ట్స్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో క్రీడలను ఒకభాగంగా చేసుకొని ఆరోగ్యవంతులుగా ఎదగాలన్నారు. కరీంనగర్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలను ఘనంగా నిర్వహించారని అందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించే అవకాశాన్నిచ్చిన డీజీపీకి ధన్యవాదాలు తెలిపారు. 20జోన్ల నుంచి 2300 మంది క్రీడాకారులు 27క్రీడాంశాల్లో పోటీపడ్డారని పేర్కొన్నారు. పోటీల విజయవంతానికి తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాలఎస్పీ అశోక్‌కుమార్, రాజన్నసిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, కరీంనగర్ ఏసీపీ ఏ లక్ష్మీనారాయణ, కరీంనగర్ ఏఎస్పీ శుభం ప్రకాశ్, తెలంగాణ స్పోర్ట్స్ ఆఫీసర్ రామారావు, ట్రైనీ ఐపీ ఎస్ వసుంధర యాదవ్, కరీంనగర్ ఏసీపీ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన హైదరాబాద్ కమిషనరేట్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డీజీపీ జితేందర్


టగ్ ఆఫ్ వార్‌లో పాల్గొన్న పోలీసు క్రీడాకారులు

● ఓవరాల్ చాంపియన్ హైదరాబాద్ కమిషనరేట్..

మూడవ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడల ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ కమిషనరేట్ జట్టు కైవసం చేసుకుంది. వివిధ క్రీడాంశాల్లో తమ ప్రతిభను చాటిన హైదరాబాద్ కమిషనరేట్ క్రీడాకారులు వ్యక్తిగత పోటీల్లో సైతం ప్రతిభను చాటి రాష్ట్ర చాంపియన్లుగా నిలిచారు. అలాగే ద్వితీయస్థానంలో టీజీఎస్‌బి-1రేంజ్ క్రీడాకారులు నిలిచారు. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్స్‌గా రాచకొండ కమిషనరేట్ నిలిచింది. పురుషుల చాంపియన్‌షిప్‌ను టీజీఎస్‌బి-1రేంజ్ సాధించగా, మహిళల విభాగంలో రాచకొండ కమిషనరేట్ చాంపియన్‌షిప్‌లను సాధించాయి. వ్యక్తిగత విభాగంలో చాంపియన్‌షిప్‌ను పురుషుల విభాగంలో భద్రాద్రి జోన్ క్రీడాకారుడు వంశీకృష్ణ సాధించగా, మహిళల విభాగంలో హైదరాబాద్ కమిషనరేట్‌కు చెందిన కే రోజా సాధించింది. బాక్సింగ్‌లో చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ కమిషనరేట్ సాధించగా, ద్వితీయ స్థానంలో టీజీఎస్‌బి-1రేంజ్ నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన వినోద్‌పోటీల మొత్తంలో ఉత్తమ బాక్సర్‌గా ఎంపికయ్యాడు. వీరందరికీ డీజీపీ డాక్టర్ జితేందర్ ట్రోఫీలను ప్రదానం చేశారు.

55.85% బీసీలు!

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన వివరాలతో నివేదికను రూపొందించారు. సమగ్ర కుల సర్వే వివరాల నివేదికను ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గ ఉపసంఘానికి అధికారులు అందజేయనున్నారు. ఆ నివేదికపై ఉపసంఘం అధ్యయనం చేయనుంది. 5న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అదే రోజు మధ్యాహ్నం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి, బీసీల రిజర్వేషన్లపై ఒక తీర్మానం చేసి.. దాన్ని కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆ మేరకు బీసీల రిజర్వేషన్లను పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మేరకు రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు మించకుండా, న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉండేలా ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. కాగా, మార్చి 20 నాటికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను పూర్తిచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆ దిశగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు అవసరమైన కార్యాచరణ చేపడుతోంది. కుల సర్వే నివేదిక ప్రభుత్వానికి చేరనుండడంతో ఎన్నికల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

బీసీ కమిషన్.. కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్..



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, సీతక్క, రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం, సురేఖ, ఉత్తమ్, జూపల్లి, కోమటిరెడ్డి, విప్ ఐలయ్య

తెలంగాణ ఏర్పాటైన తర్వాత అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సర్వే చేపట్టింది. దాని ప్రకారం 2014లో బీసీలు 51శాతం, ఓసీలు 21, ఎస్సీలు 18, ఎస్టీలు 10 శాతం ఉన్నట్టు తేలింది. కానీ, ఈ సర్వేను అధికారికంగా విడుదల చేయలేదు. మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇటీవల సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో కులం, మతం సహా అన్ని వివరాలను సేకరించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ఎంతమేర రిజర్వేషన్లను కల్పించాలనే అంశంపై ప్రభుత్వం ఈ సర్వేను వినియోగించుకోనుంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ల ఖరారు కోసం సర్కారు బీసీ కమిషన్‌తో పాటు, ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ప్రత్యేక కమిషన్ కూడా బీసీల రిజర్వేషన్లపై లోతుగా అధ్యయనం చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిసింది. సర్వే వివరాలు, ప్రత్యేక కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని.. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం తీసుకోనుంది.

మంత్రులతో సీఎం భేటీ..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్లో భేటీ అయ్యారు. బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ మీడియాతో మాట్లాడారు. పొన్నం మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే, బీసీ కులగణనపై శాసనసభలో తీర్మానం చేసి, ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. కులగణన కార్యరూపం దాల్చే అంశంపై సీఎం చర్చించారని తెలిపారు. దీంతోపాటు ఎస్సీ వర్గీకరణపై సబ్‌కమిటీ తీసుకున్న నిర్ణయాలపైనా చర్చించామన్నారు. ఈ నెల 5న సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెడుతున్నారని, అదే రోజు శాసనసభలో చర్చించి ప్రజాస్వామ్య యుతంగా ముందుకు తీసుకెళతామని చెప్పారు.

వర్గీకరణపై త్వరలో నివేదిక: రాజనర్సింహ

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దీనిపై ఇప్పటికే సానుకూలంగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం వేశారన్నారు. ఉపసంఘం సూచన మేరకు ఏక సభ్య కమిషన్‌ను నియమించామని.. ఈ కమిషన్ త్వరలో నివేదిక ఇవ్వబోతోందని తెలిపారు. దానిపై మంత్రివర్గంలో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ ఆర్యవైశ్య (22y & 24y & 26y & 27y & 29y & 31y & 32y & 34y & 35y & 37y & 38y & 39y & 40y & 42y & 44y & 45y & 47y & 49y & 51y & 52y & 54y & 56y & 58y & 59y / శ్రీమద్భగవద్గీత "మా మేరేజ్" (Since 1998) PH/WA:9291503949 AJH-003017

★ 55y / రెండవ పెళ్ళి / విడో / Fair / Govt. Job/ పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్/ ఎలాంటి బాధరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995376608 AJH-003017

★ 62y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt.Rtd / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్ / సొంత వ్యవసాయ భూమి / ఎలాంటి బాధరబందీలేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-003016

★ రజక / 44y / 5'2" / 2వ పెళ్ళి / విడో / డిగ్రీ / ప్రైవేట్ జాబ్ / 1 డాటర్ / అందమైన వధువుకి (40-50) సం.ల లోపు వరుడు కావలెను. (నో బ్రోకర్స్) ఫోన్ : 6304532708 AJH-002785

★ కుల అస్తి పట్టింపు లేదు / చౌదరి / లేట్ మ్యారేజ్ / డాక్టర్ / ఫెయిర్ / రేడియాలజిస్ట్ / 41y / 5'6" / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9703046485 AJH-002785

★ కుల అస్తి పట్టింపు లేదు / చౌదరి /43y / 5'6" / విడో / ఫెయిర్ / కార్డియాలజిస్ట్ / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 7285934589 AJH-002785

★ కమ్మ /29y / 5'4" / MS (IT) S.W.E,H1B, 100K P/A ★ 31y / 5'5" / Fair / MS (CS) S.W.E / H1B, (1-40) 123K P/A U.S.A /కమ్మ వరుడు కావలెను. ఫోన్ : 8019658575 AJH-002905

★ రజక / CA / C. Govt. Asst. మేనేజర్ / మిథాని / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ SC మాల / M.Tech, NIT / Govt. Asst. ఇంజనీర్ / TSPDCL /మంచి జీతము / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ యాదవ / B.Tech, / C.Govt. Jr. ఇంజనీర్ / రైల్వే / మంచి జీతము / 5'5" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ 2వ పెళ్ళి / కుల ప్రసక్తి లేదు / B.A, M.Com.,Govt. బ్యాంక్ ఆఫీసర్ / కెనరా బ్యాంక్ / 5'3" ఎత్తు / 31 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ రెడ్డి 2nd మ్యారేజ్ / కుల ఆస్తి పట్టింపు లేదు / వయస్సు:30, H:5.4 / సొంత బిజినెస్, అందమైన వధువుకి వరుడు కావలెను. 1st / 2nd అన్ని కులాలు & వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్ : 8143011223 AJH-15424

★ 2వ పెళ్ళి: 44 Yrs. ఎంప్లాయి, పిల్లలు లేని, సొంత ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా 60y వరకు OK. ఫోన్: 9848023736 AJH-15424

★ రెడ్డి విడో / కుల, ఆస్తి ప్రసక్తి లేదు. /AGE:35 / Qly:B.Com / Pvt. Job గల అందమైన వధువుకి వరుడు కావలెను. All Caste Marraiges Available. ఫోన్: 8121347478 AJH-15424

★ కుల పట్టింపు లేదు / విడో / 50 Yrs / Hyd / Govt. Job / మంచి జీతము, సొంత ఇల్లు / ఎకరాల ల్యాండ్స్, ఆస్తులు గల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 7093142660 AJH-15424

★ రెడ్డి / విడో / 35 Y / 5.3h / డిగ్రీ సొంత ఇల్లు, పొలం కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 9885463158 AJH-15424

★ రెడ్డి 2nd మ్యారేజ్ / (కుల/ఆస్తి) పట్టింపు లేదు. 32 Y / B.Com, Own Business & Lands వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9030062353 AJH-15424

★ రెండో పెళ్ళి, విడో, 50Yrs, Hyd ఫ్యామిలీ పెన్షనర్ / Own House (Rents) Well Settled ఏ బాదరబందీలేని అందమైన వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 8519803423 AJH-15424

★ కాపు / విడో/ Govt. 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి పట్టింపు లేదు / వయస్సు: 45, కలర్: తెలుపు / సొంత వ్యాపారము కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676896226 AJH-003014

★ కుల / ఆస్తి / వయస్సు పట్టింపు లేదు / Govt. Job. Age 43 yrs / Good Salary / ఏ బాదరబందీలేని ప్రభుత్వ ఉద్యోగికి ప్రాధాన్యం. తిరుపతి / నెల్లూరు / చిత్తూరు / అన్నమయ్య జిల్లా లకు ప్రాధాన్యత. ఫోన్ నం.8500291151 / DIRECT - NO BROKERS/ 8500291151 AJH-003014

★ బ్రాహ్మణ / 40yrs / లేట్ మ్యారేజ్ / QUA: DEGREE / PVT. EMPLOYEE, GOOD SALARY / ఫాదర్ మదర్ లేట్. 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. వరుడు కావలెను. ఫోన్:9347422789 AJH-003015

★ బ్రాహ్మణ / 27/5'4"/ QUA: 10TH CLASS / OWN TAILORING / BUSINESS / 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. శాఖ పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 42y/Widow / Telangana/ Warangal, Hyderabad / Govt. Employee / Own House & Lands / పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-003015

★ కుల ఆస్తి ప్రసక్తి లేదు / Widow / Andhra / 48y / Family Pensioner / Own Business / One Girl settled / Own House / Agriculture Lands అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581155315 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 55y / Widow / Andhra / Railway Employee / సొంత ఇల్లు / పొలాలు / మంచి జీతం / తిరుపతి, కడప, నెల్లూరు, అనంతపూర్ వారికి ప్రాధాన్యత. వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9989350417 AJH-003013


★ కుల పట్టింపు లేదు / 45y / Widow / Andhra / Govt. Job / Good Salary / Own House / పిల్లలు లేరు / వయస్సు ప్రసక్తి లేదు / వధువుకు వరుడు కావలెను. (Hyd Ok) / డైరెక్ట్ మీటింగ్ పెట్టబడును. ఫోన్: 7075948409 AJH-003013

★ మున్నూరు కాపు / 26 / డిగ్రీ / 5'3" / సొంత ఇల్లు / ఫాదర్ వ్యవసాయం / బ్రదర్ మ్యారీడ్ / అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-003013

★ FC / కుల పట్టింపు లేదు / విడో / పొలం / ఇల్లు / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9985020249 AJH-003013

★ కుల పట్టింపు లేదు / విడో / 57 Y / Govt. HM / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 8309914671 AJB-826

వధువు కావలెను



★ కుల పట్టింపు లేదు / 32y / రెండవ పెళ్ళి / మగ్గం వర్క్ (ధర్మవరం) వరునికి మొదటి / రెండవ వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్- 9885813668 AJH-003016

★ బ్రాహ్మణ, వైదికి, Dowry ప్రసక్తి లేని, Senior Citizen, Divorcee, Educated, 5 1/2Ft. పొడుగు గల Fair వరునికి ఇంటరెస్ట్ ఉన్న బ్రాహ్మణ వధువు, పిల్లలు ఉన్న Widow అయినా పరవాలేదు. SMS ద్వారా Direct గా సంప్రదించవలెను. No Brokers. Ph: 9398156204 AJH-15425

★ బెస్త, గంగపుత్ర / B.Tech / C. Govt. Asst. మేనేజర్ / SBI బ్యాంక్ / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618007652 AJH-15423

★ విశ్వబ్రాహ్మణ / B.Tech / Govt. Asst. ఇంజనీర్ / RWS / మంచి జీతము / 6' ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ కుమ్మరి / B.Tech / C.Govt. ఇన్స్‌పెక్టర్ / పోస్టల్ Dept / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15423

★ కుల పట్టింపు లేదు / 35y / ప్రైవేట్ జాబ్ చేయుచున్న వరుడికి 1వ, 2వ / పిల్లలున్నా పర్వాలేదు / బీదరికమైన / ఎలాంటి బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ : 9052882957 AJH-002905

★ పద్మశాలి / B.Tech, NIT / Govt. జాబ్ / కస్టమ్స్ ఆఫీసర్ / మంచి జీతము / 6' ఎత్తు / 30 సం.ల వరుడికి తగిన అందమైన వధువు కావలెను. ఫోన్: 8790689274 AJH-15423

★ కమ్మ / 2వ పెళ్ళి /కుల ప్రసక్తి లేదు/ B.Tech / SWE / కాగ్నిజెంట్ / ఏకైక కుమారుడు / మంచి జీతము / 5'8" ఎత్తు / 40 సం.ల పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ వడ్డెర / కుల ప్రసక్తి లేదు/ B.Tech / C. Govt. / స్కేల్-2 ఆఫీసర్ / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / మంచి జీతము / 5'11" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ SC మాదిగ / ఏకైక కుమారుడు/ M.Tech, ITI / C. Govt. డ్రైవింగ్ ఇంజనీర్ / హిందూ ఏరోనాటిక్స్ / మంచి జీతము / 5'8" ఎత్తు / 28 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ గౌడ / B.Tech, / Govt. జాబ్ / Asst. ఇంజనీర్ / జెన్‌కో / మంచి జీతము / 5'10" ఎత్తు / 30 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 7032058965 AJH-15423

★ 2వ పెళ్ళి / బ్రాహ్మణ / 52y, Crop. కాలేజీ లెక్చరర్ / మంచి జీతం / వెల్ సెటిల్డ్ వరునికి వధువు కావలెను. ఫోన్: 9848023736 AJH-15424

★ యాదవ / కురమ / 30/ MBBS. PG / 5.10 / M.Tech I.I.T / 5.7 / 40L, PA / 30 / 5.10 / MS USA /100K, Guntur, 30 / 5.8 / MDS, Guntur. సంప్ర: 9849306274 AJG-204447

